

ప్రియతమ ముఖ్యమంత్రి గారికి
స్వాగత సుమాంజలి
చింతల పవన్‌కుమార్
సర్పంచ్-ఈదుపల్లి
ప్రజా సంక్షేమమే పరమావధిగా
ఇచ్చిన మాటకు కట్టుబడి
నవరత్న పథకాలను అమలు చేస్తున్న
మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,
గౌరవనీయులు
గౌ॥ శ్రీ వై.యస్.
జగన్‌మోహన్‌రెడ్డి గారు
మత్స్యకార భరోసా
సాయం
నిధులు విడుదలకు
నేడు నిజాంపట్నం విచ్చేయుచున్న
శుభసందర్భంగా
స్వాగతం.. సుస్వాగతం...
చింతల శ్రీ కృష్ణయ్య
MPP - నగరం
జెడ్‌పిటిసి, పంచాయితి సర్పంచ్‌లు, ఎంపీటిసిలు,
వైయస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు – నగరం మండలం

కల్లంలో మొక్కజొన్న కండెలు దగ్ధం


కొల్లూరులో దగ్ధమైన మొక్కజొన్న కండెలు

కొల్లూరు: అగ్నిప్రమాదంలో కల్లాంలో ఆరబోసిన మొక్కజొన్న కండెలు దగ్ధమయ్యాయి. వివరాల మేరకు.. కొల్లూరుకు చెందిన కొల్లి వెంకటేశ్వరరావు కౌలుకు పొలం తీసుకుని మొక్కజొన్న పంట సాగు చేశాడు. కల్లాంలో ఆరబెట్టిన మొక్కజొన్న కండెలు సమీపంలోని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పురవ్వలు ఎగిసిపడటంతో మంటలు అంటుకుని దగ్ధమయ్యాయి. స్థానిక రైతులు విద్యుత్తు మోటర్ల ద్వారా పొలంలోకి నీళ్ల వదిలి మంటలను నిలువరించారు. సుమారు ఐదు ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న కండెలు దగ్ధమవడంతో రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు: ఐలవరం, శివంగులపాలెంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఏఈ ఏడుకొండలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. హైవేపై టవర్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భట్టిప్రోలు పట్టణ పరిధిలోని రైలుపేటలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. భట్టిప్రోలు మెయిన్ డ్రైయిన్‌లో పొలాలకు వెళ్లేందుకు కాలిబాట ఏర్పాటు చేసే క్రమంలో భాగంగా విద్యుత్ లైన్లు మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అద్దేపల్లి తాగునీటి సమస్యపై వినతి


ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న మనోజ్ కుమార్

భట్టిప్రోలు: భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి ఎస్సీ కాలనీలో 20 రోజులుగా తాగునీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీకి రక్షిత మంచినీటి పథకం నుంచి తాగునీరు సరిగా అందడం లేదని, ప్రత్యేకంగా మోటారు అమర్చినా పనిచేయడం లేదని తెలిపారు. మహిళలు నడచి వెళ్లి, చేతి పంపుల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నారని చెప్పారు. మురుగుడు సత్యన్నారాయణ, అంబేడ్కర్ యూత్ నాయకులు వేము రాజేష్, వి.భగవాన్‌దాస్ ఉన్నారు.

కట్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు గ్రామ దేవత కట్లమ్మ దేవస్థానంలో సోమవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అర్ధ ఏకాహం నిర్వహించారు. ప్రతి అమావాస్య ముందు వచ్చే ఏకాదశి పర్వదినాన హరే రామ, హరేకృష్ణ పారాయణం చేస్తున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమాలను దేవాలయ ప్రధాన అర్చకుడు క్రోవి రామకృష్ణ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

వీరాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ


లక్ష తమలపాకుల పూజ అందుకున్న ఆంజనేయస్వామి

రేపల్లె రూరల్: హనుమజ్జయంతి కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఏకాదశ రుద్రాభిషేకం, సువర్చల, ఆంజనేయస్వామి కల్యాణం జరిపించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు చేశారు. హనుమయ్యకు లక్ష తమలపాకుల పూజ విశేషంగా నిర్వహించారు.

రేపట్నుంచి 'లయన్స్' సమ్మర్ క్యాంప్

చేబ్రోలు: పొన్నూరులోని లయన్స్ పాలీసర్వీస్ అండ్ వెల్ఫేర్ సెంటర్‌లో మే 16వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 10 రోజుల పాటు సమ్మర్ క్యాంప్ జరుగుతుందని ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ సోమవారం తెలిపారు. స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం వారి ఆధ్వర్యంలో లయన్స్ పాలి సర్వీస్ - వెల్ఫేర్ సెంటర్ వారి సహకారంతో 'ఈ తరంలో మేము ప్రత్యేకం' టైటిల్‌తో విద్యార్థులకు డ్యాన్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. వీడియో గేమ్‌లకు బానిసలుగా మారిన విద్యార్థులకు ప్రత్యేకమైన కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా వారిలో మార్పు తీసుకురావడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని పొన్నూరు పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని శ్రీమన్నారాయణ తెలిపారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పెదనందిపాడు: విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయాలు దోహదపడతాయని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గేరా మోహనరావు అన్నారు. పెదనందిపాడులోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. గ్రంథపాలకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మోహనరావు మాట్లాడుతూ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని తెలిపారు. సుభాషిని మాట్లాడుతూ మే 8 నుంచి జూన్ 11 వరకు 40 రోజులపాటు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మంజుల, రామస్వామి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

రేపల్లె: అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన ఘటన వడ్డీవారిపాలెం పంచాయతీ, వాకావారిపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. వాకావారిపాలెంలోని కాటూరి రాంబాబుకు చెందిన పూరింటికి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. మంటలు వ్యాపించి పూరింటితోపాటు గొడ్ల చావిడి దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.1.5లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

పంటల వ్యర్థాలను తగలబెట్టరాదు



కొల్లిపర: జొన్న, మొక్కజొన్న పంటలు కోతలు అయిన తరువాత వాటిని తగలబెట్టకుండా మల్చర్ యంత్ర పరికరంతో చిన్న చిన్న ముక్కలుగా చేసి, బయో డీకంపోసర్స్ ద్వారా కుళ్లింప చేసి సేంద్రియ పదార్థాలుగా మార్చవచ్చని డీడీఏ పి. రామాంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని దావులూరులో సోమవారం గుంటూరు జిల్లా వనరుల కేంద్రం, అఖిల భారత వ్యవసాయ పరికరాల సమన్వయ కేంద్రం బాపట్ల ఆధ్వర్యంలో రైతులకు మల్చర్, బయో డీకంపోసర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీడీఏ మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న పంటలు కోతలు అనంతరం రైతులు వాటి ఆకులు, కాండాల్ని తగలబెట్టడం వల్ల భూమిలోని అనేక ఉపయోగకర జీవరాశులు చనిపోతాయన్నారు. సేంద్రియ పదార్థాలు తగ్గిపోయి తద్వారా భూమి సహజ గుణం కోల్పోయి నిస్సారంగా తయారవ్వడమే కాకుండా పర్యావరణం కూడా దెబ్బతింటుందని తెలిపారు. పంటల అవశేషాల్ని తగలబెట్టకుండా మల్చర్ పద్ధతి ద్వారా భూముల్ని దున్నాలని సూచించారు. భూమిలో సారాన్ని పెంచాలంటే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, పిల్లి పెసర వంటివి సాగు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రవీణ, ఏవో కె.వెంకటరావు, డీఆర్సీ రాజవంశీ, రైతులు పాల్గొన్నారు.


నాగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



చేబ్రోలు: ఖ్యాతిగాంచిన చేబ్రోలులోని గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. వైశాఖ బహుళ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. రజత నాగాభరణాలంకృతుడైన స్వామి ప్రత్యేక అలంకారంతో భక్తులు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

సాక్షి బాపట్ల

మంగళవారం । 16 । మే । 2023



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 521.70 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి విడుదలవుతున్న నీటిని నిలిపివేశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1700, గరిష్ట ధర రూ.3,200, మోడల్ ధర రూ.2,400 వరకు పలికింది.



ఇంద్రకీలాద్రిపై జస్టిస్ లలిత

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లలిత దంపతులు ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సోమవారం దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

నేటి నుంచి ఏపీఆర్‌జేసీ డీసీ సెట్ హాల్ టికెట్లు డౌన్‌లోడ్

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీ రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికై ఈనెల 20న జరగనున్న ఏపీఆర్‌జేసీ డీసీ సెట్ హాల్ టిక్కెట్లను మంగళవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సెట్ జిల్లా సమన్వయకర్త సీహెచ్ శిరీషా సోమవారం ఓప్రకటనలో తెలిపారు. ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్.ఇన్ సైట్ నుంచి హాల్ టిక్కెట్లను పొందాలని, ఇతర సమాచారానికి 98495 59611 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

గుంటూరు వెస్ట్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 24 నుంచి వచ్చే నెల 1వ వరకు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావుతో కలిసి నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అధిక మార్కులు రావాలని రాసే ఈ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. దీంతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియేట్ ఆర్ఐఓ జి.సునీత మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి వచ్చే నెల 1 వరకు జరగనున్న పరీక్షల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో మొత్తం 54 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రథమ సంవత్సరానికి 21,725, ద్వితీయ సంవత్సరానికి 6,424 మంది హాజరవుతున్నారని పేర్కొన్నారు.

'స్మృతివనం' పనుల పరిశీలన



పటమట(విజయవాడతూర్పు): విజయవాడ స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులను రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డిజైనర్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. విగ్రహం, స్మృతివనం డిజైన్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిర్మాణంలో పొరపాట్లు జరగకుండా పనులు జరగాలని డిజైనర్లను ఆదేశించారు. నిర్దేశిత పనులు పూర్తి కావాలని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించే ఈ ప్రాజెక్టులో లోటుపాట్లు లేకుండా నిరంతరం అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఏపీఐఐసీ అధికారులు, కేసీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళల చదరంగం పోటీలకు ఏర్పాట్లు పూర్తి

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల ఫిడే రేటింగ్ చెస్ చాంపియన్ షిప్-2023 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రోటరీ మిడ్‌టౌన్ విజయవాడ అధ్యక్షులు ఎం.కృష్ణప్రభు అన్నారు. పోటీల బ్రోచర్‌ను విజయవాడ గురునానక్‌కాలనీలోని గేట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం ఆవిష్కరించారు. కృష్ణప్రభు మాట్లాడుతూ ఏపీ చెస్ అసోసియేషన్, జూనియర్స్ చెస్ అకాడమి, గేట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్, రోటరీ మిడ్ టౌన్ సంయుక్త ఆధ్వర్యాన ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు గేట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్‌లో పోటీలు జరుగుతాయని వివరించారు. మొద టి నాలుగు స్థానాలు సాధించిన క్రీడాకారులు జూన్ 30 నుంచి జూలై 10వ తేదీ వరకు గుజరాత్‌లో జరిగే జాతీయ పోటీలకు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నా రు. ఈ పోటీలతో పాటు అండర్-7,9, 11,13,15 బాలికల చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారిణులు ఈ నెల 16వ తేదీ లోపుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీచెస్.ఓఆర్‌జీలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో రోటరీ మిడ్ టౌన్ విజయవాడ కార్యదర్శి కె.ఎస్.ఎన్.బాబు, ఉపాధ్యక్షుడు బి.రామ్మోహన్‌రెడ్డి, 'గేట్స్' చైర్మన్ టి.కృష్ణబాబు, నగర చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.రాజీవ్, సహాయ కార్యదర్శి డాక్టర్ ఎల్.మనోజ్, టోరీ చైర్మన్ ఐ.ప్రదీప్ పాల్గొన్నారు.

జగనన్న లక్ష్యం
'ఆరోగ్యాంధ్రప్రదేశ్'

- పల్నాడు జిల్లా తూబాడు గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజిని సుడిగాలి పర్యటన
- ఫ్యామిలీ డాక్టర్ సేవలపై అడుగడుగునా ఆరా
- స్వయంగా రోగుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్యంపై వాకబు



మాటే మంత్రమై : తూబాడులో రోగి నాయుడు కోటయ్యను పరామర్శిస్తున్న మంత్రి రజని

నాదెండ్ల: ఆరోగ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పల్నాడు జిల్లా తూబాడు గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని సోమ వారం ఆమె స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ పీహెచ్‌సీ పరిధిలో 250-270 వరకూ ఓపీ చూసి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో మంచానికే పరిమితమైన గొల్లపూడి గురవమ్మ, నాయుడు కోటయ్య, స్టీఫెన్‌పాల్, దావల మరియ మ్మల ఇళ్లకు వెళ్లి స్వయంగా వారి ఆరో గ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక వైద్యులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల రక్తహీనత పరీక్షలను స్వయంగా చేశారు. గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారి మరియదాసుకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వయస్సులో ఈ చిన్నారికి సుమారు 10 శాతం హిమోగ్లోబిన్ ఉండాల్సి ఉండగా 8.5 మాత్రమే ఉందని రిపోర్టులో తేలింది. దీనిపై స్థానిక వైద్యాధికారి సాయిశ్వేత మాట్లాడుతూ హిమోగ్లోబిన్ మెరుగుపడాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులను పిలి చి చిన్నారికి ప్రతిరోజూ కోడిగుడ్లు, పాలు, పప్పు, ఆకుకూరల ఆహారం ఎక్కువగా తినిపించాలని కోరారు. అనంతరం జగనన్న సంపూర్ణ పోషణపై చర్చించారు. ఫ్యామిలీ వైద్య విధానం ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంతో షంగా ఉన్నారని, ఇంటి ముందుకే వైద్యం అందుబాటులో రావటంతో పేద కుటుంబాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమకు ఈ తరహా ప్రభుత్వ వైద్యం అందలేదని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్య శాలల్లో అందుబాటులో లేని మందుల వివరాలు ఇస్తే వాటిని తెప్పించి అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటా నని వైద్యులతో అన్నారు. రోగులకు అవసరమైన అన్ని మందులు ప్రభుత్వ వైద్యశాలల ద్వారా అందించాలన్నారు. విధానాన్ని మరింత మెరుగుపరచి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని దరిచేర్చేందు కు నిరంతరం కృషి చేస్తున్నామని తెలి పారు. పేదవాడి ఆరోగ్య రక్షణే ప్రభుత్వ సంకల్పమన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతతో లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోళ్లమూడి కాశయ్య, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, వైద్య ఆరోగ్య శాఖ జేడీ రమేష్, జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ హనుమ కుమార్, డీఎంహెచ్‌వో శోభారాణి, స్థానిక వైద్యులు ప్రియాంక, సాయిశ్వేత, సీడీపీవో శాంతకుమారి, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు కురుగంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, నాయకులు మద్దూరి కోటిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



'అవ్వ'స్థలన్నీ చెల్లు: తూబాడులో రోగి తేరీజమ్మను ఆరోగ్యం గురించి తెలుసుకుంటూ..



రజినీ.. సంజీవని : అంగన్‌వాడీ కేంద్రంలో ఓ చిన్నారికి రక్త పరీక్షలు పరిశీలిస్తూ..



రేపటి తరానికి రక్ష : అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం గురించి వాకబు చేస్తూ ..



హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీ మోపిదేవి, ఎస్పీ వకుల్ జిందాల్

మత్స్యకార భరోసాకు సర్వం సిద్ధం

హాజరుకానున్న ముఖ్యమంత్రి
- 1,23,519 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.123.52 కోట్లు జమ
- ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ మోపిదేవి, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్



నిజాంపట్నంలో సిద్ధం చేసిన సభాస్థలి

నిజాంపట్నం: వైఎస్సార్ మత్స్యకార భరోసా నగదు పంపిణీ కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. మంగళవారం నిజాంపట్నంలో జరిగే మత్స్యకార భరోసా కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని 1,23,519 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున రూ.123.52 కోట్ల నగదును బటన్ నొక్కి జమ చేయనున్నారు. కార్యక్రమానికి సంబంధించి సీఎం సభాస్థలి, సభా ప్రాంగణం లోపలికి ప్రజలు వచ్చే మార్గం, బయటకు వెళ్లే మార్గం వీవీఐపీ, వీఐపీ మార్గాలు, సభ ప్రాంగణానికి వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్, వీవీఐపీ, వీఐపీ వాహనాల పార్కింగ్‌ను అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. అదే విధంగా హెలీప్యాడ్, హెలీప్యాడ్ వద్ద పార్కింగ్, చుట్టూ బ్యారికేడింగ్ సిద్ధం చేశారు. హెలీప్యాడ్ నుంచి సీఎం సభాస్థలి వరకూ రహదారి వెంట బారికేడ్లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చే మార్గం, సభా ప్రాంగణంలో పూర్తిగా సీసీ కెమెరాలను అమర్చారు. హెలీప్యాడ్ నుంచి సభాస్థలి వరకూ ముఖ్యమంత్రి ప్రయాణించనున్న బస్సును ఎస్పీ వకుల్ జిందాల్ దగ్గరుండి ట్రైల్‌రన్ పరిశీలించారు.

ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సోమవారం ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్‌లు పరిశీలించారు. బందోబస్తు నిమిత్తం ఇప్పటికే పోలీసు యంత్రాంగం నిజాంపట్నం చేరుకుంది.

ఆరుగురు ఉత్తమ రైతులకు సన్మానం

ప్రశంసా పత్రాలు అందజేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్



రైతులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కలెక్టర్

నరసరావుపేట: జిల్లాలో తక్కువ సాగు ఖర్చుతో అధిక దిగుబడి సాధించిన ఆరుగురు ఉత్తమ రైతులకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ దుశ్శాలువతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సన్మానం పొందిన ఉత్తమ రైతులు, వారు సాధించిన ప్రగతి వివరాలు ఇలా ఉన్నాయి. మాచర్ల నియోజకవర్గం రెంటచింతల గ్రామానికి చెందిన భవనం పున్నారెడ్డి మూడు ఎకరాల పొలంలో వరి సాగుచేసి ఎకరాకు 45 బస్తాల దిగుబడి సాధించారు. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు మూడావత్ అంజీనాయక్ ఎనిమిది ఎకరాల్లో ప్రత్తిపంటను సాగుచేసి ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. గురజాల నియోజకవర్గం దాచేపల్లి గ్రామానికి చెందిన రైతు యర్రంశెట్టి సాయి తన 1.25 ఎకరాల్లో ప్రత్తిపంటతో పాటు కందిని అంతర పంటగా సాగుచేశారు. ప్రత్తి 12 క్వింటాళ్లు, కంది మూడు క్వింటాళ్ల దిగుబడి సాధించారు. దాచేపల్లి గ్రామం బైరపోలు ఏలియా అనే రైతు తన రెండెకరాల పొలంలో రూ.35 వేలు ఖర్చుతో ప్రత్తితో పాటు అంతరపంటగా కంది వేశారు. ప్రత్తి 14 క్వింటాళ్లు, కంది నాలుగు క్వింటాళ్ల దిగుబడి సాధించారు. రాజుపాలెం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రాల జగన్‌మోహనరావు ఐదెకరాలలో ప్రకృతి వ్యవసాయ విధానంతో జామ, పనస, మామిడి, దానిమ్మ, కూరగాయలను అతి తక్కువ ఖర్చుతో సాగుచేసి అధిక దిగుబడి సాధించారు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తెల్లూరి చంద్రారెడ్డి రెండెకరాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంతో వరి, నిమ్మ, కూరగాయల పంటలను సాగుచేసి అధిక ఆదాయం పొందారు.

కారంచేడు కార్యదర్శిపై వేటు

కారంచేడు: మండల సమావేశంలో నిర్లక్ష్యంగా మాట్లాడినందుకు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్‌కు గురయ్యాడు. మండల కేంద్రం కారంచేడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎం.బెన్‌హర్‌ను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి సమాచారం అందింది. బెన్‌హర్ కొంతకాలంగా గ్రేడ్-3 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 5వ తేదీన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావుతో పాటు, ఎంపీటీసీ సభ్యుడు యార్లగడ్డ అక్కయ్య చౌదరిలు పంచాయతీలో నిధుల వివరాలు తెలిపాలని ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదు. వీటితో పాటు ఆర్థిక సంఘం నిధుల వినియోగంపైనా సభ్యులు ప్రశ్నించారు. వీటికీ సరైన సమాధానాలు చెప్పకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా బదులిచ్చాడు. 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం, విధులను దుర్వినియోగపరచడం వంటి అనేక కారణాలతో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబుల ఆధ్వర్యంలో తీర్మానం తయారు చేశారు. ఈ నివేదికను జిల్లా పంచాయతీ అధికారి, ఉన్నతాధికారులకు పంపారు.

ఎండ ప్రచండం



- భగ్గుమన్న భానుడు
- 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రెంటచింతలలో అత్యధికంగా 48.6
- నిర్మానుష్యంగా రోడ్లు
- గుంటూరు, పొన్నూరు, బాపట్ల, సత్తెనపల్లి, నరసరావుపేటలలో 45కు పైనే!



సాక్షి ప్రతినిధి, గుంటూరు: భానుడు భగ్గుమంటున్నాడు. గత వారంలో అకాల వర్షాల వల్ల ఉష్ణోగ్రతలు తగ్గినా గత నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. గుంటూరు నగరంలో సోమవారం అత్యధికంగా 46.00 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పల్నాడు జిల్లా రెంటచింతలలో సోమవారం గరిష్ట ఉష్ణోగ్రత 48.6 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 30.4 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో 45.9 డిగ్రీలు, నర్సరావు పేట మండలం రావిపాడు గ్రామంలో 45.8, బాప ట్లలో 45.16, బాపట్ల జిల్లా చినగంజాంలో 45.7 డిగ్రీల సెలిసియస్ నమోదైంది. దీంతో ఒక్కసారిగా పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం ఆరు గంటల నుంచే వేడిగాలులు ప్రారంభం అవుతున్నాయి. రాత్రి సమయంలో కూడా 30 డిగ్రీలకుపైనే ఉండటంతో ఉక్కపోత భరించలేకుండా ఉంది. దీంతో ఉదయం పది గంటల నుంచే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వ్యాపారాలు కూడా తగ్గిపోయాయి. ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. రాత్రి 10 గంటలు దాటినా వడగాలులు తగ్గకపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో నాలు గురోజుల పాటు ఇదేస్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు బయట తిరగవద్దని వైద్యులు సూచిస్తున్నారు. బయటకు వస్తే టోపీ ధరించడంతో పాటు, చెవులకు రుమాలు కట్టుకోవాలని, శరీరం డీ హైడ్రేషన్‌కి గురికాకుండా తరచూ నీరు, గ్లూకోజ్ వాటర్, బార్లీ నీరు తాగుతుండాలని సూచిస్తున్నారు. వేసవి సందర్భంగా ఎండలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసు కోవాలని, చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోవడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. రోహిణికార్తె (25.5.23 నుంచి 08.06.23) వరకూ ఎండలు ఇదేవిధంగా ఉండే అవకాశం ఉంది. దీంతో ఏసీలు, ఫ్యాన్లు, కూలర్లు, ఫ్రిజ్లు వంటి వాడకం పెరగడం వల్ల రానున్న పదిరోజులు విద్యుత్ డిమాండ్ పీక్‌స్టేజికి వెళ్తుందని ట్రాన్స్‌కో అధికారులు భావిస్తున్నారు.

ముస్లిం సంక్షేమ సంఘం లీగల్‌సెల్ అధ్యక్షుడిగా జబ్బార్

అద్దంకి రూరల్: జిల్లా ముస్లిం సంక్షేమ సంఘం లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా అద్దంకి పట్టణానికి చెందిన న్యాయవాది షేక్ అబ్దుల్ జబ్బార్‌ను నియమించినట్లు జిల్లా ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రషీద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ జబ్బార్ ముస్లింలకు న్యాయపరమైన సాయం అందిచటానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ యూనియన్ ప్రెసిడెంట్ షేక్ ఇబ్రహీం, ఇంకొల్లు మండల అధ్యక్షుడు షేక్ రషీద్, అద్దంకి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ముత్తుపల్లి మొహిద్దీర్ పాల్గొన్నారు.

కంటైనర్‌ను ఢీకొన్న కారు

భార్యాభర్తలకు గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన కారు ముందు భాగం



హైవే అంబులెన్స్‌లో క్షతగాత్రుడు

సింగరాయకొండ: ముందు వెళ్తున్న కంటైనర్ లారీని కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం ఉదయం సింగరాయకొండ మండల పరిధిలో జాతీయ రహదారిపై పెరల్ డిస్టిలరీ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. గుంటూరుకు చెందిన కె.సాంబిరెడ్డి, శివపార్వతి దంపతులు కుమార్తె వివాహం సందర్భంగా శుభలేఖలు పంచేందుకు కారులో నెల్లూరు వెళ్తున్నారు. హైదరాబాద్ నుంచి పెరల్ కంపెనీకి లోడ్‌తో వస్తున్న కంటైనర్ లారీ ఫ్యాక్టరీలోకి వెళ్లే ప్రయత్నంలో ఆకస్మాత్తుగా వేగం తగ్గింది. ఈ క్రమంలో కంటైనర్ వెనక భాగాన్ని కారు బలంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు కాగా భార్యాభర్తలిద్దరూ గాయపడ్డారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహమ్మద్ ఫిరోజ్‌పాతిమా తెలిపారు.

నీటి కుంటలో పడి విద్యార్థి మృతి

రాజుపాలెం: విద్యార్థి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన ఘటన మండలంలోని కొండమోడు సమీపంలోని మామిడి తోటలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు.. కొండమోడు గ్రామానికి చెందిన ఎస్‌కే షరీఫ్(12) ఒక ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో సరదాగా శ్రీ సాయిబాలాజీ నర్సరీ వారు ఏర్పాటు చేసిన కృతిమ నీటికుంటలో ఈతకు వెళ్లి కుంటలో పడి మృతి చెందాడు. నీటి కుంట ఎక్కువ లోతు ఉండడంతో మృతి చెందాడు.

వరి పొట్టు లారీ బోల్తా

ఒకరి మృతి, డ్రైవర్‌తో సహా ఇద్దరికి గాయాలు



మృతిచెందిన నాగుల మీరా

బల్లికురవ: డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవటంతో వరిపొట్టు రవాణా చేసే మినీ లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో కూలి దుర్మణం పాలయ్యాడు. డ్రైవర్‌తో సహా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం ఉదయం మేదరమెట్ల–నార్కెట్‌పల్లి నామ్ రహదారిలోని బల్లికురవ మండలంలోని రామాంజనేయపురం వద్ద చోటుచేసుకుంది. వివరాలు.. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుళ్లపల్లి గ్రామానికి చెందిన వారు (డ్రైవర్‌తో సహా) వరి పొట్టును మినీ లారీలో అద్దంకి సమీపంలో అన్‌లోడ్ చేసి తిరిగి వెళ్తుండగా ప్రమాదం సంభవించింది. లారీ ఒక పక్కకు ఒరగడంతో క్యాబిన్‌లో కూర్చున్న కూలీ షేక్ నాగులమీరా(53) కిందపడి అక్కడికక్కడే చనిపోయాడు. డ్రైవర్ చందా రంజాన్‌వలి, మరో ఇద్దరు కూలీలు షేక్ సుభానీ, రామాపురం వలి గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు చికిత్స నిమిత్తం నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ సీ బాలకృష్ణ పరిశీలించారు. మృతుడు నాగులమీరాకు భార్య ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుమారుడు షేక్ మౌలాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నాగుల మీరా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి ఒరిగిన పొట్టు లారీ

నమ్మక ద్రోహి చంద్రబాబు

దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర

వేటపాలెం: చంద్రబాబు నాయుడు నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్‌ని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. మండల పరిధిలోని రామనగర్‌లో సురేంద్ర ఆధ్వర్యంలో చేనేతల సమావేశం సోమవారం రాత్రి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేనేతలను గుర్తించి మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికీ పెట్టుబడి కింద నేతన్న నేస్తం ద్వారా రూ.24 వేలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు దఫాలుగా రూ.96 వేలు నేతన్న నేస్తం ద్వారా అందించారని గుర్తు చేశారు. చేనేతలకు వంద యూనిట్లు పవర్ సబ్సిడీ ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో చేనేతలకు 25 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా చేనేతలకు నమ్మక ద్రోహం చేశారని దుయ్యబట్టారు. నాడు జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చేనేత వస్త్రాలపై జీఎస్టీ వద్దని ఒక్కమాట కూడా మాట్లాడకుండా చేనేతలకు తీరని అన్యాయం చేశారన్నారు. మరలా మరో ద్రోహం చేయడానికి లోకేష్ యువగళం యాత్రలో అబద్ధాలు చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. చేనేతల పక్షపాతి జగనన్నకు ప్రజల మద్దతు ఉందన్నారు. కార్యక్రమంలో బుద్ధి శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, మోహనరావు, నాగభూషణరావు, శ్రీను పాల్గొన్నారు.

గుంటూరు ఎస్‌బీ డీఎస్పీగా సుభాష్ బాధ్యతల స్వీకారం

నగరంపాలెం(గుంటూరు): గుంటూరు స్పెషల్ బ్రాంచి (ఎస్‌బీ) కొత్త డీఎస్పీ ఎ.సుభాష్ సోమవారం కలెక్టర్ బంగ్లా రోడ్‌లోని ఎస్‌బీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో ఆయన గుంటూరు ఎస్‌బీకి బదిలీ అయిన విషయం విదితమే. ఆయన 2019 గ్రూప్–1 అధికారి. గతంలో పార్వతీపురం డీఎస్పీగా విధులు నిర్వర్తించారు. డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్, పలువురు పోలీస్ ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఉత్తమ నాటికగా లక్ష్మణ రేఖ దాటితే!

- ఉత్తమ నటుడు ఎస్.ఎం.బాషా
- ఉత్తమ నటి లహరి (ఆస్తికలు)

నరసరావుపేట ఈస్ట్: నరసరావుపేట రంగస్థలి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆహ్వాన నాటిక పోటీలు ముగిశాయి. పోటీల విజేతలకు ఆదివారం రాత్రి బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్రదర్శనగా హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ వారి లక్ష్మణ రేఖ దాటితే! నిలిచింది. ఈ నాటికలో విశ్వనాథం పాత్రధారి ఎస్.ఎం.బాషాకు ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం(లీలామోహన్) బహుమతులు లభించాయి. అలాగే ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా పెదకాకాని గంగోత్రి వారి ఆస్తికలు నాటిక ఎంపిక కాగా, దీనిలో జయమ్మ పాత్రధారి గుడివాడ లహరి, ఉత్తమ నటి బహుమతి గెలుచుకుంది. ఆస్తికలు నాటిక ఉత్తమ ఆహార్యం(పరమేష్), ఉత్తమ రచన(పిన్నమనేని మృత్యుంజయరావు) బహుమతులు లభించాయి. తెనాలి కళల కాణాచి కళాకారులు ప్రదర్శించిన అంధ స్వరం తృతీయ ఉత్తమ ప్రదర్శనగా నిలవటంతో పాటు ఉత్తమ బాలనటులు(ఆరాధ్య, గీతాంజలి, లోహిత్, జోయల్), ఉత్తమ క్యారక్టర్ నటి(దివ్యచౌదరి), ఉత్తమ రంగాలంకరణ(ఫణీంద్ర) బహుమతులు అందుకున్నారు. కాగా, ఉత్తమ ప్రతి నాయకురాలుగా విశాఖపట్నం తెలుగు కళా సమితి వారి నిశ్శబ్దమా! నీఖరీదెంత? నాటికలో పల్లవి పాత్ర ధారిణి హేమ, ఉత్తమ క్యారెక్టర్ నటునిగా కుమార్ పాత్రధారి వరప్రసాద్ ఎంపికయ్యారు. ఈ నాటిక దర్శకుడు చలసాని కృష్ణప్రసాద్ ఉత్తమ దర్శకుని బహుమతి అందుకున్నారు. ప్రత్యేక జ్యూరీ నటులుగా కొల్లా రాధకృష్ణ(రైతే రాజు), గిరిబాబు(చీకటిపువ్వు), సునయన (సాహితీ సూక్తం), జ్యోతి (ఓ క్రైమ్ కథ) బహుమతులు అందుకున్నారు.



లక్ష్మణ రేఖ దాటితే! లోని ఓ సన్నివేశం

పీటీజీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రిన్సిపాల్ శ్రీనునాయక్

విజయపురిసౌత్: స్థానిక పీటీజీ గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.శ్రీనునాయక్ సోమవారం కోరారు. మూడో తరగతిలో నూతన ప్రవేశాల కొరకు పీటీజీ చెంచు విద్యార్థులకు 58, కొండసవర 2, ఎస్సీ 1, బీసీ 1, ఓసీ 1 ఆయా ఏరియాలలో ఉన్నటువంటి ఆదిమ గిరిజన తెగలకు చెందిన వారికి 15, ఏజెన్సీ కోటలో 1 మొత్తం 80 ఖాళీలు ఉన్నాయన్నారు. బ్యాక్‌లాగ్ ఖాళీలలో 4వ తరగతిలో 43, 5వ తరగతిలో 37, 6వ తరగతిలో 52, 7వ తరగతిలో 18, 8వ తరగతిలో 6, 9వ తరగతిలో 30 మొత్తం 186 ఖాళీలు పీటీజీ చెంచు విద్యార్థులతో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తులను విజయపురిసౌత్‌లోని పీటీజీ పాఠశాలలో అందజేయాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్థి ఆధార్ నకలు కాపీ, విద్యార్థి తల్లి, తండ్రి ఆధార్ నకలు కాపీ, విద్యార్థి కుల ధ్రువీకరణ పత్రం, వార్షిక ఆదాయం నకలు కాపీ, రేషన్ కార్డు నకలు కాపీ జత చేయాలన్నారు. ఇతర వివరాలకు పీటీజీ పాఠశాల ప్రిన్సిపాల్ 9490957256 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆలిండియా ఎన్‌సీసీ క్యాంప్‌లో విద్యార్థి ప్రతిభ



గౌస్‌బాషాను అభినందిస్తున్న కమాండింగ్ ఆఫీసర్ సునీల్ గౌతమ్, ఎన్‌సీసీ అధికారులు

చీరాల టౌన్: ఆలిండియా ఎన్‌సీసీ క్యాంప్‌లో చీరాల విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. ఈనెల 8 నుంచి 13వ తేదీ వరకు చెన్నైలోని డీఆర్‌డీఓలో నిర్వహించిన 'ఆలిండియా ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్' ఎన్‌సీసీ శిక్షణ శిబిరంలో చీరాల వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థి షేక్ గౌస్‌బాషా సిల్వర్ మెడల్ సాధించాడు. ప్రతిభ చూపిన క్యాడెట్‌ను సోమవారం కళాశాలలోని 23 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్‌గౌతమ్ అభినందించారు. కల్నల్ మాట్లాడుతూ బెటాలియన్ పరిధిలోని ఎన్‌సీసీ క్యాడెట్లు శిక్షణలో చక్కని ప్రతిభ చూపి పతకాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఎన్‌సీసీ ద్వారా నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం పెరుగుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలపై గీసిన చిత్రాలకు క్యాడెట్ గౌస్‌బాషాకు సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి మేడికొండ రాజేష్‌బాబు, సుబేదార్ లక్ష్మణ్‌సింగ్ నేగీ, హవల్దార్ గాలయ్య ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

వేమూరు: అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఎస్‌ఐ చౌడయ్య తెలిపిన వివరాలు.. బూతుమల్లి గ్రామానికి చెందిన నంబూరు హరిప్రసాద్(60) వేమూరు నుంచి బూతుమల్లి సైకిల్‌పై వెళుతున్నాడు. చంపాడు కాలువ వద్ద మలుపు తిరుగుతున్న సమయంలో తెనాలి నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న పవన్ సైకిల్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. 108లో తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. హరిప్రసాద్ మృతి చెందాడు. పవన్‌కుమార్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడి..

కర్లపాలెం: బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడిన యువకుడిని ట్రక్కు ఆటో ఢీకొనటంతో మృతి చెందిన ఘటన మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. కర్లపాలెం ఏఎస్‌ఐ సాంబశివరావు తెలిపిన వివరాలు.. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం మూర్తినగర్ ఎస్టీ కాలనీకి చెందిన గాలి శ్రీనివాసరావు(25) సోమవారం చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో బంధువుల వివాహానికి హాజరై తిరిగి ద్విచక్ర వాహనంపై బాపట్ల వైపు వెళ్తూ కర్లపాలెం మండలంలోని బుద్ధాం గ్రామం వద్ద బైక్ అదుపు రోడ్డుపై పడ్డాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ట్రక్కు ఆటో శ్రీనివాసరావును ఢీకొనటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుని 108లో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అతను అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారని ఏఎస్‌ఐ సాంబశివరావు తెలిపారు. మృతుడి మేనత్త కొట్లూరి శివమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్‌ఐ తెలిపారు.

గదుల నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తాం

ఆర్టీసీ ఈడీ ఆదంసాహెబ్




బస్టాండ్ ఆవరణను పరిశీలిస్తున్న ఈడీ ఆదం సాహెబ్, ఆర్టీసీ అధికారులు

మేదరమెట్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గదులు నిర్మించేందుకు త్వరలో టెండర్లు పిలుస్తామని ఆర్టీసీ నెల్లూరు రీజినల్ ఈడీ కే ఆదంసాహెబ్ తెలిపారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో రెండు రోజుల కిందట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణకు ఆనుకొని ఉన్న ఆక్రమణలను పంచాయతీ అధికారులు తొలగించారు. బస్టాండ్ ఆవరణను సోమవారం పరిశీలించారు. ఈడీ వెంట డీఎం రామ్మోహన్‌రావు, సీఐ మహబూబీ, ఏఈ వెంకటేశ్వర్లు, కంట్రోలర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు దివీస్ లాబొరేటరీస్ క్యాంపస్ సెలక్షన్స్

వేటపాలెం: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో దివీస్ లాబొరేటరీస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఈ నెల 17వ తేదీ నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. 2023లో ఏ కళాశాలలోనైనా బీటెక్ మెకానికల్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంఎస్సీ, బీఎస్సీ(కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ) పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఎంపిక బుధవారం ఉదయం 9 గంటల నుంచి కళాశాల రిక్రూట్‌మెంట్ ఫెసిలిటీలో జరుగుతాయని ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాలరావు తెలిపారు. అర్హతను బట్టి సంవత్సరానికి రూ.2.40 లక్షల నుంచి రూ.2.88 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని చెప్పారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థులు వారి బయోడేటా, పది, ఇంటర్, డిగ్రీ, పీజీ మార్కుల లిస్టు, ఆధార్ జిరాక్స్, మూడు పాస్‌పోర్టు కలర్ ఫొటోలతో హాజరు కావాలని కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు.

పురుగు మందుతాగి యువకుడి ఆత్మహత్య



మృతుడు వెంకట్రావు

అద్దంకి రూరల్: భార్య తన పుట్టింటి నుంచి ఇక రాదని మనస్తాపానికి గురైన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అద్దంకి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ సమందర్‌వలి అందించిన వివరాలు.. మండలంలోని రామాయపాలేనికి చెందిన మన్యం కొండమ్మ రెండో కుమారుడైన మన్యం వెంకట్రావు(25) కట్టెలు కొట్టి బొగ్గు కాల్చుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండేళ్ల కిందట కురిచేడు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన యోగయ్య కుమార్తె సుకన్యతో వివాహం అయింది. వివాహమైన ఏడాదికే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావటంతో ఇద్దరు వేర్వేరుగా ఉంటున్నారు. సుకన్య తన పుట్టింటిలో వెంకట్రావు రామాయపాలెంలో ఉంటున్నాడు. భార్య తనవద్దకు ఇక రాదని రోజు బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో కిందపడి కేకలు వేస్తుండగా కుటుంబ సభ్యులు ప్రశ్నించడంతో పురుగుల మందు తాగానని చెప్పాడు. వెంటనే అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యుడు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తల్లి మన్యం కొండమ్మ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు నమోదు చేశారు.

ఇండియన్ బ్యాంక్ — బ్రాడీపేట బ్రాంచి, గుంటూరు, గుంటూరు జిల్లా

స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A" (రూల్ 8 (6) కి గాను నిబంధనతో చూచుట)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్ వారికి 1) మెస్సర్స్ బాలాజీ గ్రానైట్స్ (ఋణగ్రహీత) ప్రొ॥ శ్రీమతి పొపులూరి ఉషారాణి, (ఋణగ్రహీత / తనఖాదారు), 2) శ్రీమతి పొపులూరి ఉషారాణి (ఋణగ్రహీత / హామీదారు) 3) శ్రీ పొపులూరి సత్యనారాయణ (హామీదారు / తనఖాదారు) మరియు 4) శ్రీ పొపులూరి లక్ష్మీ కోటేశ్వరరావు (హామీదారు) గార్లు ది. 03-04-2023 నాటికి చెల్లించవలసిన బాకాయి మొత్తము రూ. 2,12,13,464/- [illegible] బకాయి కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, బ్రాడీపేట బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా స్వాధీనపరచుకోబడిన [illegible] స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికపై తేది 21-06-2023న విక్రయించబడునని [illegible] 1) మెస్సర్స్ బాలాజీ గ్రానైట్స్ (ఋణగ్రహీత) ప్రొ॥ శ్రీమతి పొపులూరి ఉషారాణి (ఋణగ్రహీత / తనఖాదారు). 2) శ్రీమతి పొపులూరి ఉషారాణి (ఋణగ్రహీత / హామీదారు). 3) శ్రీ పొపులూరి సత్యనారాయణ (హామీదారు / తనఖాదారు) మరియు 4) శ్రీ పొపులూరి లక్ష్మీ కోటేశ్వరరావు (హామీదారు) గార్లకు [illegible]

ఈ వేలం విధానం ద్వారా విక్రయించదలచిన [illegible] క్రింద ఇవ్వబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి వివరం –1: ప్రకాశం జిల్లా, మార్టూరు సబ్ డివిజన్, బల్లికురవ మండలం ఏరియా, వేమవరం గ్రామ పంచాయితీ & గ్రామ సర్వే నెం. 28/1 వద్ద ఎకరా 2–18 సెంట్లు అందలి ఎకరా 0–23.32 సెంట్లు మరియు సర్వే నెం. 28/2 వద్ద ఎకరా 1–95 సెంట్లు అందలి ఎకరా 0–53.32 సెంట్లు మొత్తం ఎకరా 4–13 సెంట్లు అందలి ఎకరా 0–77.64 సెంట్ల భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చబడు సర్టిఫికేట్ డి. ఓ.ఐ.ఎస్. నెం. 2/2693/2016 తేది 26–07–2016 దానిని జారీ చేసినవారు ఆర్‌డీఓ, ఒంగోలు. డి. నెం. 28/1సి, ఎకరా 0–23 సెంట్లు మరియు డి.నెం. 28/2బి, ఎకరా 0–54 సెంట్లు మొత్తం ఎకరా 0–77 సెంట్లు లేదా 3726–8 చ॥గ॥ల [illegible] శ్రీమతి పొపులూరి ఉషారాణి గారికి చెందినది. హద్దులు: తూర్పు: [illegible] 60 అడుగుల వెడల్పు గల భూమి, దక్షిణం: వై.ఆర్.యం. [illegible] భూమి, పడమర: డొంక, ఉత్తరం: పొపులూరి లక్ష్మీ కోటేశ్వరరావు గారికి చెందిన భూమి. పై సరిహద్దుల మధ్య మొత్తం 3726.8 చ॥గ॥ [illegible] (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2243/2016, [illegible], మార్టూరు)

ఋణభారములు తాకట్టు ఋణభారాలు : లేవు	రిజర్వు ధర : రూ. 1,71,27,200/-
ధరావత్తు : 17,30,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-
ఈ–వేలం తేది మరియు సమయం : 21-06-2023 – ఉ. 10 గం. నుండి మ. 2 గం.లకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6459787728A	

ఆస్తి వివరం –2: గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, యడ్లపాడు మండలం, చిలకలూరిపేట సబ్ డివిజన్, తిమ్మాపురం గ్రామ ఏరియా, డి.నెం. 296/2, వద్ద ఎకరా 1.16 సెంట్లు మరియు డి.నెం. 279/2 వద్ద ఎకరా 1.44 సెంట్లు మరియు డి.నెం. 277/2 వద్ద ఎకరా 3.97 సెంట్లు భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చబడు సర్టిఫికేట్ డి. డి.ఐ.ఎస్. నెం. 4960/2016-E, 4959/2016-E7, 4958/2016-E, తేది: 27-07-2016 దానిని జారీ చేసినవారు ఆర్‌డీఓ, నర్సరావుపేట. తిమ్మాపురం గ్రామ డి.నెం. 296/2బి వద్ద ఎకరా 1.16 సెంట్లు మరియు డి.నెం. 279/2బి వద్ద ఎకరా 1.44 సెంట్లు మరియు డి.నెం. 277/2బి వద్ద ఎకరా 1.37 సెంట్లు మొత్తం ఎకరా 3.97 సెంట్లు లేదా 19124.8 చ॥గ॥ల స్థలము మరియు మొత్తం [illegible] శ్రీ పొపులూరి సత్యనారాయణ గారికి చెందినవి. హద్దులు: తూర్పు: [illegible] గారి భూమి హద్దు, దక్షిణం: [illegible] హద్దు, పడమర: [illegible] గారి భూమి హద్దు, ఉత్తరం: [illegible] గారి భూమి హద్దు. (రిజిస్టర్డ్ నెం. 39/1986, [illegible])

ఋణభారములు తాకట్టు ఋణభారాలు : లేవు	రిజర్వు ధర : రూ. 2,34,23,000/-
ధరావత్తు మొత్తం : 23,43,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-
ఈ–వేలం తేది & సమయం : 21-06-2023 – ఉ. 10 గం. నుండి మ. 2 గం.లకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6459787728B	

వివరణ దారులు సంబంధిత సర్వీసు ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్‌ను సందర్శించి (www.mstcecommerce.com) వేలం నందు పాల్గొనవలెను [illegible] MSTC హెల్ప్‌డెస్క్ వారి నెంబరు 033-22901004 మరియు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లు [illegible] MSTC Ltd Mail ID : ibapiop@mstcecommerce.com మరియు [illegible] Email ID : ibapifin@mstcecommerce.com వారిని సంప్రదించగలరు.

అన్ని వివరాలు, ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు http://ibapi.in ను సంప్రదించవలెను [illegible] హెల్ప్ లైన్ నెంబర్లు : 18001025026, 011-41106131.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ http://ibapi.in మరియు www.mstcecommerce.com నందు సందర్శించగలరు.

గమనిక : [illegible]

తేది : 15-05-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : బ్రాడీపేట, గుంటూరు — ఇండియన్ బ్యాంక్